RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

# QUICK TODAY

quicktodaynews.com





## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్

ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడిరచారు. 'నాకు బరువు పెరగ డానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.



## హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎªలాట్‌ఫామ్ దీని రన్‌-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తి కరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడిరచారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.



## బాలీవుండ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబో తున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.



## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా

పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకో బోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com